# మన దేశ భద్రత విషయంలో మన సైనికుల పాత్ర అమోఘం.









**- భారత సైనికులకు మా సెల్యూట్..**
**- మన దేశ సైనికులు చాటిన ఆపరేషన్ సింధూర్ శత్రు దేశాలకు గొప్ప హెచ్చరిక లాంటిదే**
**పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి.**

పుట్టపర్తి,జనసముద్రం న్యూస్, మే 18 :
ఆపరేషన్ సింధూర్ విజయ వంతమైన సందర్భంగా భారత సైనికులకు మద్దతుగా సత్యసాయి పుట్టపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించిన తిరంగా ర్యాలీలో పాల్గొన్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి
జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, జిల్లా ఎస్పీ విరత్న,స్థానిక కూటమి పార్టీ నాయకులు,ప్రభుత్వ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.
ఈ తిరంగ యాత్ర ర్యాలీ సత్యమ్మ గుడి నుంచి సాయి మా హోటల్ వరకు ర్యాలీ నిర్వహించారు.
అమర వీరులకు జోహార్లు...
వందేమాతరం భారత్ మాతాకీ జై అంటూ ప్రతి ఒక్కరు నినాదాలు చేశారు.
**ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ,** ఆపరేషన్ సింధూర్ తో మన ఇండియన్ ఆర్మీ శక్తి ఏంటో ప్రపంచానికి చాటమన్నారు.
ప్రతి భారతీయుడు ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండిస్తూ మన కేంద్ర ప్రభుత్వానికి,మన దేశ సైనికులకు మద్దతుగా యావత్ భారత్ నిలిచిందని గుర్తు చేశారు.త్రివిధ దళాలకు మద్దతుగా ఈ తిరంగా ర్యాలిని నిర్వహించినట్లు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు.మన దేశ భద్రత విషయాల్లో రాజీ పడబోమనే ఉద్దేశ్యాన్ని ఇతర దేశాలకు ఒక హెచ్చరికను మన సైనికులు చూపిన పోరట పటిమే ఇందుకు నిదర్శనం అన్నారు.పహల్గాం లాంటి సంఘటనలు పునరావృతమైతే ఆపరేషన్ సిందూర్ లాంటివి కూడా మళ్ళీ పునరావృతం అవుతాయనీ, అందుకుఇండియా ఆర్మీ సిద్ధంగా ఉందని తెలిపారు.
ఉగ్రవాదంపై మన రక్షణ దళాలు చేస్తున్న పోరాటానికి మద్దతుగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సెల్యూట్ చేసారు.
ప్రపంచం గర్వించదగ్గ మన రక్షణ కవచంలా మన త్రివిధ దళాలు ఒక్క భారతదేశంలోనే ఉన్నాయనీ గర్వ పడుతున్నామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు.పుట్టపర్తి పురవీధుల్లో ప్రతి ఒక్కరూ జాతీయ జెండాల పట్టుకుని వందే మాతరం అంటూ నినాదాలు చేశారు.అనంతరం జాతీయ గీతాలాపన గావించి జెండా వందనం చేశారు.
ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు బిజెపిజిల్లా అధ్యక్షుడు శేఖర్,లాయర్ హరికృష్ణ,జ్యోతి ప్రసాద్,రామాంజినేయులు సూర్యనారాయణ,
నారాయణ్ ,జన సేన నాయకులు పత్తి చంద్రశేఖర్, అబ్దుల్లా,టీడీపీనాయకులుబోయరామాంజినేయులు, సామకోటీ ఆదినారాయణ,రామారావు, లక్ష్మీపతి, గంగాధర్ నాయుడు, బీసీ గంగన్న,బెస్త చలపతి, సుభచంద్ర,సురేష్ చౌదరి,కృష్ణ ప్రసాద్, మహమ్మద్ రఫీ,ఓబులేసు,మాలమనోహర్,ఉమాపతి,శ్రీరాములు ,తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ సక్సెస్ సందర్భంగా భారత్ సైనికులకు మద్దతుగా అనంత లో నిర్వహించిన తిరంగ ర్యాలీలో పాల్గొన్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సిందూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి.

పుట్టపర్తి,జనసముద్రం న్యూస్,మే 18:-
ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా నిర్వహించిన భారత సైనికులకు మద్దతుగా అనంతపురంలో శనివారం నిర్వహించిన తిరంగా ర్యాలీలో పాల్గొన్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు మంత్రులు పయ్యావుల కేశవ్ సత్యకుమార్ యాదవ్,ఎంపీ అంబికాలక్ష్మీనారాయణఎమ్మెల్యేలు దగ్గుపాటి,ఎమ్మెస్ రాజు, శ్రావణి,జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్,ఎస్పీ జగదీష్ జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ,ఇతరప్రజాప్రతినిధులు,కూటమిపార్టీలనాయకులు కార్యకర్తలు,ప్రభుత్వ అధికారులు విద్యార్థులు, మాజీ ఆర్మీ అధికారులు నగర ప్రజలు పాల్గొన్నారు.




ఈ ర్యాలీ అనంతపురం ఆర్ట్స్ కాలేజ్ మైదానం నుంచి టవర్ క్లాక్ సుభాష్ రోడ్డు మీదుగా సప్తగిరి సర్కిల్ మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా జెండా సర్కిల్ వరకు సాగింది.అమరవీరులకు జోహార్లు..భారత్ మాతాకీ జై వందేమాతరం అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.



# పరిశుభ్రత జీవితంలో భాగం కావాలి

## ప్రతీఒక్కరూ మొక్కలు నాటాలి:జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

కొత్తచెరువు,జనసముద్రం న్యూస్,మే 18 :
వ్యక్తిగత,పరిసరాల పరిశుభ్రత ప్రతీఒక్కరి జీవితంలో భాగం కావాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు.మన ప్రాంతం,మన రాష్ట్రం స్వచ్ఛదనంతో ఉన్నప్పుడే స్వర్ణాంధ్ర సాధన సాధ్యమవుతుందని అన్నారు.
ప్రతీఒక్కరూ స్వచ్ఛాంధ్ర సాధనలో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు.
కొత్తచెరువు మండల ప్రధాన కేంద్రంలో శనివారం జరిగిన స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛదివస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ముందుగా ఎన్టీఆర్ సర్కిల్ మానవ హారంగా పాల్గొన్నారు. సబికులచే స్వర్ణాంధ్ర స్వచ్ఛంద ప్రతిజ్ఞ గావించారు.అనంతరం బస్టాండ్ నందు చలివేంద్రాన్ని ప్రారంభించారు.
అనంతరం కొత్త చెరువు మేజర్ పంచాయతీ కార్యాలయం నందు జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉష్ణ తాపం నుంచి ఉపశమనం కల్గించే లక్ష్యంతో ఈ నెల స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు.



ఈ రోజు నుంచీ నెల రోజులపాటు నిర్వహించే కార్యక్రమాల్లో వేడి నుంచి రక్షణ పొందే మార్గాలు, వడదెబ్బపైఅవగాహన,నివారణాచర్యలనుసూచించడం,చలివేంద్రాల ఏర్పాటు,మజ్జిగ,ఓఆర్ఎస్ పంపిణీ తదితర కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. మానవ దేహంలో అధిక శాతం నీరు ఉంటుందని తెలిపారు. వేసవి కాలంలో ప్రతి ఒక్కరు నీరు సమృద్ధిగా తాగాలని తెలిపారు.పశు పక్షాదులకు సైతం త్రాగునీరు అందించే ఏర్పాటు చేయాలని కోరారు. చెట్లు వాతావరణ తాపాన్ని తగ్గిస్తాయని,



కాబట్టి ప్రతీఒక్కరూ విరివిగా మొక్కలను నాటాలని సూచించారు.
ప్రతీఒక్కరూ వ్యక్తిగత,పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తే ఆరోగ్యకరంగా ఉంటారని కలెక్టర్ సూచించారు.
ఈ కార్యక్రమంలో డిపిఓ సమత,డిడబ్ల్యూఎంఏపిడి విజయేంద్ర ప్రసాద్,ఎమ్మార్వో నీల కంఠారెడ్డి, ఎంపీడీవో నటరాజ్, మెడికల్ఆఫీసర్ అశ్వత్‌బాబు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు పేద కుటుంబాలకు ఇవ్వాలి

మహబూబాబాద్ జిల్లా,జనసముద్రం న్యూస్
రిపోర్టర్ గంగారం మే18:
సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య ఆధ్వర్యంలో గంగారం లో ర్యాలీ నిర్వహించి ఎంపిడిఓ కు వినతి పత్రం అందజేశారు.అనంతరం ఐలయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలలో పారదర్శకత పాటించి ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు లో అర్హులైన ప్రతి ఒక్కరికీ కేటాయించాలని డిమాండ్ చేశారు.
ఇందిరమ్మకమిటీలుఎలాంటి ప్రమాణాలు పాటించకుండా ఇష్ట రీతిన ఇండ్ల కేటాయింపు చేశారని ఇందిరమ్మ కమిటీలు రద్దు చేసి ప్రభుత్వ అధికారులు సర్వే చేసి ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు చేయాలని కోరారు.
నియోజక వర్గానికి 3500 ఇండ్లు ఇచ్చారని ఐటిడిఎ పరిదిలో ఆదివాసీలకు.చెంచులకు అదనంగా 500




నంచి 700 ఇండ్లు ఇచ్చారని గుర్తు చేశారు.
ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు వెంకటయ్య వజ్జ సమ్మక్క యాపా వెంకటయ్య ఈసం సారయ్య పుల్లక్క రాజమల్లు జగ్గారావు సుభద్ర లక్ష్మి సరోజాన పిడి ఎస్సి కార్యదర్శి నాగరాజు మధు కిరణ్ అజయ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

# తాండూర్ మున్సిపల్ కు 79 కుట్టు మీషన్లు

**- 20వ తేదీ లోపు అర్హులైన లబ్దిదారులని గుర్తించాలి.**
**- తాండూరు మున్సిపల్ ఇంచార్జి కమిషనర్ నరేందర్ రెడ్డి**

జనసముద్రం ప్రతినిధి తాండూరు (మే18)
తాండూరు మున్సిపల్ కు 79 కుట్టు మీషన్లు మంజూరు అయ్యాయని ఇంచార్జి మున్సిపల్ కమిషనర్ నరేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తేలిపారు.
శనివారం కార్యక్రమములో వికారాబాద్ జిల్లా మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ రవికుమార్ తో కలసి ఇంచార్జ్ కమిషనర్ నరేందర్ రెడ్డి మున్సిపల్ వార్డు అధికారులు మెప్మా ఆర్పి లతో కలిపీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా మున్సిపల్ ఇంచార్జి కమిషనర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతు మైనారిటీ కార్పొరేషన్ ద్వారా 79 కుట్టు మీషన్లు మంజూరు అయ్యాయని తేలిపారు.ఇప్పటికే కుట్టు మీషన్ల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడం జరిగిందని అర్హులైన వారిని గుర్తించెందుకు వార్డు అధికారులు ఆర్పీలు దృష్టి సారించాలని అన్నారు.




తేల్ల రేషన్ కార్డు రు రెండు లక్షల లోపు ఆదాయం 18-55ఎండ్లు ఉన్నవారు అర్హులని స్పష్టం చేశారు.
అన్నీ ధ్రువ పత్రాలని పరిశీలించి ఈ నేల 20 వ తేదీ లోపు లబ్దిదారులని గుర్తించాలి అన్నారు.
ఈ కార్యక్రమంలో టిఎంసి రాజేంద్ర ప్రసాద్,కో ఆర్డినేటర్‌విశాల,వార్డు అధికారులు ఆర్పీలు పాల్గొన్నారు.

# శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయంలో ఘనంగా ప్రారంభమైన రాజగోపురం శిఖర ప్రతిష్ట పూజలు

మల్కాజిగిరి, జనసముద్రం న్యూస్ 18 మే
మల్కాజిగిరి నియోజకవర్గం, నేరేడుమెట్టు ప్రధాన రోడ్డులో ఉన్న శ్రీ అన్నపూర్ణ సహిత శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయం ఏర్పడి 100 ఏళ్ళు అవుతున్న సందర్భంగా ఈనెల 19న సోమవారం రోజు శ్రీ తాండవ కాశి క్షేత్రం పీఠాధీశ్వరులు. శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామిజీ చేతుల మీదుగా రాజగోపురం శిఖర ప్రతిష్ట , మహా కుంభాభిషేకం సంతాన నవగ్రహ ప్రతిష్ట కార్యక్రమాల్లో భాగంగా శనివారం ఉదయం యాగశాలలో గోమాత ప్రవేశంతో రాజగోపురం ప్రతిష్ట పూజా కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమైనాయి . గణపతి పూజ పుణ్యాహవాచనం దీక్షధారణం యాగశాల ప్రవేశం దేవత ఆహ్వానం అగ్ని ప్రతిష్ట గణపతి హెూమం వైభవంగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్చారణ లతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. కార్యక్రమంలో రాజగోపురం ప్రతిష్ట దాతలు రవీంద్ర దత్త రంజిత జి అనిల్ కుమార్ రోజా వేముల తో పాటు సతీ సమేత నవగ్రహ ప్రతిష్టా దాతలు గంట ప్రవీణ్ వాసవి దంపతులు దివంగత ఆలయ చైర్మన్ బి ఎం వెంకట్రావు





కుటుంబ సభ్యులు ఆలయ అధ్యక్షులు బిఎం రాజారాం కుటుంబ సభ్యులు, ఆలయ కమిటీ నిర్వాహకులు జిఎం రమేష్ , ఏరాజు సామల సత్యనారాయణ, గంగాధరి కృష్ణ , ఈ గణేష్ విజయ్ కుమార్ సువర్ణ లక్ష్మి జంగిలి శివకుమార్, జంగిలి మహేశ్వరి, ఆకుల మీనా, సామల ఉమాదేవి, జగదీష్, వేదవత్, నవీన్, గంగాధరి స్నేహ, భావన, ప్రణతి, జక్కుల ప్రశాంతి, జక్కుల మాధవి, తదితరులు పాల్గొన్నారు.